19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 08 జులై 2025


## సెక్సువల్ మసాజ్ పేరుతో మోసం

### -దోపిడీకి పాల్పడిన ముగ్గురు అరెస్ట్
### - మరొకరి కోసం గాలింపు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 7:** కరీంనగర్‌లో సెక్సువల్ మసాజ్ యాప్ ద్వారా యువకులను ట్రాప్ చేసి, బెదిరించి డబ్బులు దోచుకుంటున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి రూరల్ పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేశారు.వివరాల్లోకి వెళ్తే, నిజామాబాద్ జిల్లా తాళ్ళపల్లి గ్రామానికి చెందిన



పిపావత్ నగేశ్ (21) కరీంనగర్‌లో డిగ్రీ చదువుతూ, రాంనగ ర్‌లోని %ాజ% హాస్టల్‌లో ఉంటున్నాడు. ఇటీవలే హైదరాబాద్‌లో స్పా మసాజ్ నేర్చుకున్న నగేశ్, కరీంనగర్ వచ్చి 'గ్రైండర్' అనే డేటింగ్ యాప్‌ను ఉపయో గించి హెూమోసెక్సువల్ మసాజ్‌లు చేయడం మొదలుపెట్టాడు. ఎవరైనా ఫోన్ చేసి కోరితే, వారి వద్దకు వెళ్లి మసాజ్ చేసి డబ్బులు తీసుకునేవాడు.ఈ నెల 4న, గ్రైండర్ యాప్ ద్వారా ఒక వ్యక్తి నగేశ్‌ను సెక్సువల్ మసాజ్ కోసం పిలిచాడు. కరీంనగర్ నుండి పెద్దపల్లి వెళ్లే దారిలో ఉన్న ఎఫ్.ఎం. రేడియో స్టేషన్ వద్దకు రమ్మని చెప్పడంతో,

-2లో

## భక్తులకు సౌకర్యర్థం ఆలయ అభివృద్ధి



### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 7 :** ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం ఆలయ అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఎస్సి,ఎస్టి,మైనార్టీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలి పారు. సోమవారం ధర్మపురి పట్టణం లోని స్థానిక బ్రాహ్మణ సంఘం వద్ద గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ జరిగిన స్థలం యొక్క ప్రహరీ ఫినిషింగ్ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం ఆలయ అర్చకులు అధికారుల సూచనల మేరకు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవాన్ని స్థానిక బ్రాహ్మణ సం ఘం వద్ద గల శ్రీ సచ్చిదానంద స్వామి వారి స్థలం కు మార్చి కళ్యాణము ఘనం గా నిర్వహించి భక్తుల, గ్రామ ప్రజల మన్ననలు పొందమని ఆ స్థలం విష యంలో కూడా సచ్చిదానంద స్వామి వారికి వేరే చోట స్థలాన్ని కేటాయిం చి కళ్యాణం జరిగిన స్థలంలో కల్యా ణ మండపం ఏర్పాటు చేసి చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి వారిని కోరినప్పుడు స్వామి వారు కూడా సానుకూలంగా

-2లో

## రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

### -ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 7:** రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ లతల ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివార ణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగు తోందన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ ట్రాఫిక్ అనాలసిస్ బ్యూరో ని ప్రారం భించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంట రోడ్డు ప్రమా దాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివార ణ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని, అందులో బాగంగా

-2లో

# పిన్ని లీలలు ఎన్నో!



- పిచ్చెక్కించిన ఆశనా..
- వెర్రెక్కించిన బిట్ కాయినా..
- చాటుమాటు సంబంధమా...
- తోడికోడలిపై అక్కసు...
- చిన్నారి హత్యకు దారి...
- యూట్యూబ్ చూసి ఘాతుకం...

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జులై 7:** **పిన్ని పరాయిదైపోయింది. అమ్మ తర్వాత అమ్మలా ఉండాల్సిన పిన్ని తోడేలయింది. అభం శుభం తెలియని చిన్నారి ప్రాణాలు బలిగొంది. ఉమ్మడి కుటుంబాల్లో తల్లి తర్వాత ఎక్కువగా చనువుతో ఉండేది పిన్ని, పెద్దమ్మలతోనే. అమ్మతో చెప్పుకోని విషయాలు కూడా పిన్ని, పెద్దమ్మలతో షేర్ చేసుకునేంతలా క్లోజ్‌గా ఉంటారు పిల్లలు. అలాంటిది కూతురు లాంటి చిన్నారిని ఓ పిన్ని అతి కిరాతకంగా చంపడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ఆకుల మమత అలియాస్ మౌనిక క్రూరత్వం వెలుగులోకి వచ్చింది.**

పగబట్టిన పిన్ని...

ఆదర్శనగర్‌లో జరిగిన చిన్నారి హత్యకేసు పోలీసులకు సవాల్‌గా మారింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ దగ్గరుండి దర్యాప్తు పర్యవేక్షించారు. దాదాపు యాభై మందిని పోలీసులు ఎంక్వైరీ చేయడం హాట్ టాపిక్కైంది. తొలుత పలు రకాల అనుమానాలు వ్యక్తమైనా... చివరకు చిన్నమ్మే హత్యకు ఒడిగట్టిందనే విషయం దుమారం రేపింది. అదలావుంటే దర్యాప్తు నిష్పక్షపాతంగా జరిపితే మరిన్ని నిజాలు వెలుగుచూసే అవకాశం ఉందంటున్నారు స్థానికులు.

బిట్ కాయిన్ ఉచ్చు...

భర్త విదేశాలకు వెళ్లి కష్టపడి సంపాదిస్తుంటే... ఇక్కడ భార్యేమో డబ్బు మోజులో పడింది. బిట్ కాయిన్ ఉచ్చులో చిక్కుకుని పచ్చని సంసారం నాశనం చేసుకుంది మమత అలియాస్ మౌనిక. 25 లక్షలకు పైగా బిట్ కాయిన్ వ్యాపారంలో పెట్టిందనే విషయం పోలీసుల దర్యాప్తులో తేలినట్లు సమాచారం. బంధువుల నుంచి కూడా డబ్బులు పెట్టించేదేమోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ క్రమంలో బంధువులు తనతో సరిగా మాట్లాడకుండా... తోడికోడలితో మంచిగా మాట్లాడేసరికి ఆమెపై పగ పెంచుకుందో ఏమో గానీ... చివరకు చిన్నారి బలిపశువైంది. అసలు మమతను బిట్ కాయిన్ ముగ్గులోకి ఎవరు దించారనే దిశగా దర్యాప్తు చేస్తే మరిన్ని నిజాలు బయటపడే అవకాశం లేకపోలేదనే టాక్ నడుస్తోంది. ఏ లోటు లేని కుటుంబంలో... బిట్ కాయిన్ ఉచ్చు పెద్ద దుమారమే రేపిందనేది చర్చానీయాంశంగా మారింది.

చేసిన తప్పు బయటపడొద్దని....

అదలావుంటే... విదేశాల్లో ఉన్న భర్త దగ్గరకు వెళ్లేందుకు తోడికోడలు రెడీ అవుతున్న తరుణంలో మమత ఈ దారుణానికి ఒడిగట్టింది. మమత భర్త కూడా విదేశాల్లో ఉండటం... తోడికోడలు అక్కడికి వెళుతుండటం జీర్ణించుకోలేకపోయిందనే విషయం బయటపడింది. బిట్ కాయిన్ వ్యాపారంలో తాను పెట్టిన డబ్బుల గురించి తోడికోడలు తన భర్తకు ఎక్కడ చెబుతుందోననే భయం మమతను వెంటాడిందేమోననే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అంతేకాదు చాటుమాటు సంబంధాలు ఏమైనా ఉంటే... ఆ విషయం కూడా తోడికోడలుకు తెలుసేమో అనేది మరో కోణంగా కనిపిస్తోంది. ఆ క్రమంలో చిన్నారిని చంపేస్తే... తోడికోడలు విదేశాలకు వెళ్లకుండా ఆగిపోతుందనే కోణంలో హత్య చేసినట్లుగా

-2లో



## కత్తి వెంకటస్వామిని కలిసిన జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 07 :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం హైదరాబాదులోని గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు స్థానిక ఎన్నికల పరిశీలకుడు కత్తి వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిశారు  ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు వెంకటస్వామి తో కాంగ్రెస్ పార్టీ సంస్థ గత వ్యవహారాలపై చర్చించారు.

## పలువురికి మాజీమంత్రి పరామర్శ



**చురకలు విలేకరి,ధర్మపురి, జులై 7 :** ధర్మపురి పట్టణంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులను మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పరామర్శించారు.ధర్మపురి మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఇందరపు రామన్న ప్రమాదవశాత్తు గాయపడగా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి మురళి అనారోగ్యం బారిన పడిన విషయం తెలుసుకున్న మాజీమంత్రి పరామర్శించి కారణాలు తెలుసుకొని ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అయ్యోరి సత్యనారాయణ కుటుంబాన్ని, అల్లకొండ శ్రావణి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, సంగి శేఖర్,చిర్నేని నర్సయ్య, తరాల కార్తీక్, బండారు రంజిత్,బాలరాజు తదితరులున్నారు.

## జిల్లాలో ఇద్దరు ఎస్ఐలకు స్థానచలనం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 7 :** జగిత్యాల జిల్లాలో ఇద్దరు ఎస్ఐలకు స్థానచలనం కల్పిస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బుగ్గారం ఎస్ఐగా పని చేస్తున్న ఎం.శ్రీధర్ రెడ్డిని మేడిపల్లికి, విఆర్ జగిత్యాలలో పనిచేస్తున్న గొంగటి సతీష్ ను బుగ్గారం ఎస్ఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 7 :** ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలనీ కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పెద్దపూర్ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీలో బాగంగా పాఠశాల పరిసరాలను తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల యాజమాన్యానికి ఆదేశించారు. అనంతరం విద్యార్థులు హాజరు వివరాలను తెలుసుకొని ప్రస్తుత వర్షాకాల సీజన్ దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వీరి వెంట ప్రిన్సిపాల్ మాధవిలత, నాయకులు ఉన్నారు.





## ఆటో ఎక్కిన పీరీలు

**చురకలు విలేఖరి చిగురు మామిడి జూలై 7 :** ఎనుకటి కాలంలో మొహర్రం మాసం వచ్చిందంటే చాలు, పీరిల కొట్టం కాడ గ్రామ చిన్న, పెద్దలతో సందడిగా ఉండేది. ఎత్తుకుంటే పుణ్యం లభిస్తుందని బరకతిగా ఉంటుందని భావించి పీరిలను ఎత్తుకునేందుకు పోటీ ఉండేది. అలావాకాడ ఆటలాడేందుకు వివిధ యూత్ గ్రూపులు నేనంటే నేనని వాదులాడుకునే వారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగై పోతుండటం, రానురాను పండుగలకు ఆదరణ తగ్గుతుండడంతో గ్రామాల్లో పీరీలు ఎత్తుకునే వారు కరువైన పరిస్థితి నెలకొందనేదానికి ఆటోలో ఎక్కిన ఈపీరిలా పరిస్థితి చూస్తే అద్దం పడుతోంది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం సమీపంలోని గునుకుల పల్లె కు షహదత్ సందర్భంగా



ఊరేగించేందుకు ముజావర్లు ఆటోలో తీసుకెళ్తుండగా "చురకలు" కెమెరా క్లిక్ మనిపించింది.

# పిన్ని లీలలు ఎన్నో..!

**మొదటి పేజీ తరువాయి...**
భావిస్తున్నారు కొందరు.

**యూట్యూబ్ ప్రేరణ....**
ఐదేళ్ల చిన్నారిని అతి కిరాతకంగా చంపడం మామూలు విషయం కాదు. మామూలు గృహిణి మమతకు అంత ధైర్యం ఎలా వచ్చిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తే విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయని సమాచారం. యూట్యూబ్ వేదికగా పలు వీడియోలు చూసి హత్యకు ప్లాన్ చేసిందనే క్లూ దొరికినట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా ఆమె ఫోన్ తనిఖీ చేస్తే ఈ విషయం బయటపడినట్లుగా అర్థమవుతోంది.

**పక్కోడి ఖాతాలో వేసేస్తే పోలా...**
అదంతా ఒక ఎత్తైతే... చిన్నారిని చంపేసి పక్కింటోడి ఖాతాలో వేద్దామనుకున్న ఐడియా... మమత మానసిక స్థితికి అద్దం పడుతోంది. పక్కింట్లో నివాసముండే ఒక వ్యక్తి సైకోగా వ్యవహరిస్తాడనే ప్రచారముంది. అదే అదనుగా తీసుకుని ఈ చిన్నారి హత్యను అతడి ఖాతాలో వేసేందుకు సిద్ధమైంది. అలాగే అందర్నీ నమ్మించే ప్రయత్నం కూడా చేసింది. అయితే అతడు ఊర్లో లేకపోవడం... ఆ ఇంటికి తాళం ఉండటం... వెరసి పోలీసుల దృష్టి ఇతరుల మీదకు మళ్లింది. ఆ క్రమంలో మమతను ఇంటరాగేషన్ చేయడంతో అసలు విషయం వెలుగుచూసింది.

**ఎవరైనా సహకరించారా...?**
చిన్నారిని హత్య చేయడంలో మమతకు ఎవరైనా సహకరించారా? అనే కోణంలో కూడా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆమె ఫోన్ కాంటాక్ట్ లిస్ట్ క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు... ఎవరితో ఎప్పుడెప్పుడు మాట్లాడిందో ఆరా తీస్తే మరిన్ని నిజాలు బయటపడే అవకాశముందనే చర్చ జరుగుతోంది. మమతకు బిట్ కాయిన్ పరిచయం చేసిన వ్యక్తులు ఎవరైనా ఈ మర్డర్ కేసులో పాలుపంచుకున్నారా అనేది కూడా హాట్ టాపిక్కైంది. అదలావుంటే చాటుమాటు సంబంధాలు కూడా ఈ కేసులో కీలకంగా మారే అవకాశముందనే టాక్ నడుస్తోంది. ఏది ఏమైనా తన స్వార్థం కోసం ముక్కుపచ్చలారని చిన్నారి జీవితం చిదిమేయడం భావ్యం కాదంటున్నారు స్థానికులు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**జాతీయ రహదారిపై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదే విదంగా హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత్ ,విలేజెస్, కి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కలిగించాలని అధికారులకు సూచించారు. జిల్లా లో ఉన్న 43 బ్లాక్ స్పాట్స్ ను పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ బి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివరణ పై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్.లత మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్డు కండిషన్ లో లేకపోవడం, సైనేజ్ బోర్డులు, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ లు లేకపోవడం వల్ల అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

## భక్తులకు సౌకర్యార్థం ఆలయ అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి....** స్పందించి ఒప్పుకోవడం జరిందని తెలిపారు. కళ్యాణ స్థలాన్ని ఎల్లప్పుడూ పవిత్రంగా ఉంచే విధంగా చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి ఈ రోజు పనులు ప్రారంభించడం జరుగుతుందని,ఒక అన్నదాన సత్రం ఏర్పాటు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, నాయకులు సంఘనబట్ల దినేష్, వేముల రాజేశ్,చిపిరిశెట్టి రాజేశ్,చిలుముల లక్ష్మణ్,సింహారాజు ప్రసాద్, రందేని మోగిలి,అర్చకులు కమిటీ సభ్యులు, అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెక్సువల్ మసాజ్ పేరుతో మోసం

**మొదటి పేజీ తరువాయి...** నగేశ్ రాపిడోలో బైక్ బుక్ చేసుకొని అక్కడికి వెళ్ళాడు. అక్కడ ఒక వ్యక్తి పరిచయం చేసుకొని, ఇద్దరూ కలిసి రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్ళారు. మసాజ్‌ల గురించి మాట్లాడుతుండగా, అప్పటికే రెండు వైపుల నుండి వచ్చిన మరో ఇద్దరు వ్యక్తులు నగేశ్‌ను దూషిస్తూ, చేతులతో కొట్టారు. అతని వద్ద ఉన్న డబ్బులు ఇవ్వాలని, లేదంటే చంపేస్తామని బెదిరించారు. భయపడిన నగేశ్ తన ఫోన్‌పే ద్వారా వారి నంబర్‌కు ?15,000 పంపించాడు. అలాగే, జేబులో ఉన్న ?2,000 మరియు చేతికి ఉన్న వాచ్‌ను కూడా ఇచ్చేశాడు. డబ్బులు తీసుకున్న అనంతరం నిందితులు అక్కడి నుండి పారిపోయారు.భయంతో రెండు రోజులు హాస్టల్‌లోనే ఉన్న నగేశ్, శనివారం (జులై 6) పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి, నగేశ్ పంపించిన ఫోన్‌పే నంబర్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. రూరల్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పడి నిందితుల కోసం గాలించాయి.జులై 7 మధ్యాహ్నం, సాంకేతికతను ఉపయోగించి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగర్ కు చెందిన ఎస్.కె. షాబుద్దీన్ ఏ సాదాబ్ ఇంటి వద్దకు వెళ్ళిన పోలీసులు, ఈ నేరంలో పాల్గొన్న ముగ్గురు నిందితులు ముస్తాఫా ఏ ఇమ్రాన్, మహ్మద్ అమీర్, మరియు సాదాబ్‌లను పట్టుకున్నారు. విచారణలో వారు నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. బషీర్ అనే మరో నిందితుడు పారిపోయాడని తెలిపారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి ?14,000 నగదు మరియు 3 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న బషీర్‌ను కూడా త్వరలోనే పట్టుకుంటామని రూరల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు ఒక ముఖ్య విజ్ఞప్తి చేశారు: ఇకపై ఎవరైనా సెక్సువల్ అప్లికేషన్‌లు ఉపయోగించి ఇతరులను మోసపూరితంగా పిలిపిస్తే , వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా హిజ్రాలు, యువకులు, విద్యార్థులు ఇటువంటి యాప్‌లకు దూరంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అటువంటి అసాంఘిక కార్యకలాపాలు తమ దృష్టికి వస్తే, లేదా ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సి.ఐ. నిరంజన్ రెడ్డి తో పాటు ఎస్సై లక్ష్మా రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# నూకపల్లిలో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 7 :** నూకపల్లిలోని డబుల్ బెడ్రూమ్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ. బారీ ఆధ్వర్యంలో కాలనీవాసులు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ. బారీ మాట్లాడుతూ నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీని ఇటీవలే ప్రభుత్వం జగిత్యాల మున్సిపాలిటీలో విలీనం చేసిందని, అక్కడ విద్యార్థులకు పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు చదువు నిమిత్తం జగిత్యాల పట్టణానికి వచ్చి వెళ్తున్నారని, ఒక పెళ్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలోనే ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఇబ్బందులు తప్పుతాయన్నారు. ప్రతిరోజు విద్యార్థులు నూకపల్లి నుండి జగిత్యాల పట్టణానికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల ఇబ్బందులు తొలగించడానికి నూకపల్లి నుండి జగిత్యాలకు ఓ బస్సును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు నసీమ్ అహ్మద్, నయీమ్, నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య హాస్పిటల్లోని వైద్యులకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూలై 07 :** మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు ప్రపంచ జోనోసిస్ డే పురస్కరించుకొని మెట్పల్లి పట్టణ పశు వైద్య హాస్పిటల్లోని వైద్యులను లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఫ్రెంచ్ జీవ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ 1885 జులై 6న మిస్టర్ అనే బాలుడికి కుక్క కరిచినప్పుడు రెబిస్ కు మొదటి మోతాదు టీకాను ఇచ్చాడు ఆ టీకా చిన్నారి ప్రాణం కాపాడింది అప్పటి నుండి జోనోటిక్ వ్యాధికి వ్యతిరేకంగా మొదటి తీగ వేసిన వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 6న ప్రపంచ జూనియర్స్ దినోత్సవంగా జరుపుకుం టున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెట్పల్లి కార్యదర్శి జైపాల్ రెడ్డి గారు, కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్, ఇల్లెందుల శ్రీనివాస్, సబ్బని చంద్రశేఖర్ ఆప్టికల్ రాజు వాసం చంద్రశేఖర్ బొమ్మల శివ, ఆల్ రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక మార్పు - అభివృద్ధికి మలుపు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూలై 07 :** 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవము లో భాగంగా మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో, నేషనల్ హైవే పెద్ద గుండు సమీపంలో 300 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగినది. చెట్లను నాటి వాటిని సంరక్షింపజేయాలని ఉద్దేశ్యంతో కార్యక్రమం ద్వారా పట్టణంలోని 5వ వార్డ్ లో నేషనల్ హైవే పెద్ద గుండు సమీపంలో మొక్కలను కమిషనర్ టీ. మోహన్ ఆధ్వర్యంలో మొక్కలను నాటడం జరిగినది. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ముందర మొక్కలు నాటాలని వాటిని సంరక్షించే బాధ్యత ప్రజలు తీసుకోవాలని మనం మొక్కలు పెట్టినచో అవి మనకు ఆక్సిజన్ ఇస్తాయని మెట్పల్లి మున్సిపాలిటీని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు మెట్ పల్లిలోని నేషనల్ హైవే డివైడర్లపై ఉన్నటువంటి మొక్కలను ఎక్కడ లేని విధంగా కటింగ్ చేస్తూ సర్వసుందరంగా తయారు చేస్తున్నామని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ అశోక్ నరేష్ వనమహోత్సవ సిబ్బంది పాల్గొన్నారు

# పీరీల ఉరేగింపు,మొహరం మటికీల వేడుక



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (07) :**
మండలంలో మొహరం వేడుకల్లో భాగంగా సోమవారం మటికీలను భక్తులు తీశారు. ఇబ్రహిం పట్నం మండల కేంద్రంతో పాటు బర్దిపుర్, గోదుర్,వర్షకోండ,అమ్మకపెట్ తదితర గ్రామాల్లో భక్తులు మట్టికిలను తీశారు. ముందుగా కొత్త చిన్న కుండలను తీసుకువచ్చి వాటిని శుభ్రంగా కడిగి దానికి పూలతో గంధం తో అలంకరించి ఇంట్లో బెల్లం పానకం తీసి ఆ మట్టికిలో పోసి డప్పు చప్పుల మధ్య స్థానిక మసీదులకు తీసుకువెళ్లి పీరీల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి పిరిలకు సమర్పించారు. తొమ్మిదో రోజు ఈ మటికిల పానకం చేయడం జరుగుతుంది. అలాగే పదవ రోజైన షహదత్ అనగా పెద్ద సరిగతి వేడుకలు జరిగాయి దీంతో మొహరం వేడుకలు ముగింపు జరుగుతుంది. ఈసందర్భంగా బర్దిపుర్ గ్రామంలో సోంతి మెహన్ యెగి కర్వల్ ట్లస్టు అధ్వర్యం పిరిల ఉరేగింపు పెద్దయెత్తున్న పులి వేశాల మధ్య సాగింది. గ్రామస్తులు,భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలు కూల్చివేత



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జూలై 07 :** ఎన్ఫోర్స్మెంట్ టీమ్ లీడర్ & రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు మునిసిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణమును ఎన్ఫోర్స్మెంట్ టీమ్ సభ్యుల సమక్షంలో తొలగించడం జరిగినది. ఇందులో భాగంగా పట్టణంలోని 9వ వార్డ్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణంను తొలగించుటకు పలు మార్లు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీచేయడం జరిగినది. అట్టి నిర్మాణమును ఈరోజు మున్సిపల్ అధికారులు తొలగించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ టి పి ఎస్ అశోక్, టి పి బి ఓ లు రాజేష్, యమున, నితిక, ఎన్ఫోర్స్ మెంట్ టీమ్ సభ్యులు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్, తిమ్మాపూర్, యామాపూర్, ఫకీర్ కొండాపూర్ ,ములరాంపూర్ గ్రామలలోని ప్రభుత్వ పాఠశాలలో మెట్ పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారి అధ్వర్యం లో 127 మంది పేద విద్యార్థులకు రాత పుస్తకాలను, ఇతర సామాగ్రిని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ రెడ్డి, వేముల రవీందర్ రెడ్డి, గురుడు శ్రీకాంత్, చింటూ, రవితేజ ,సాయి ప్రశాంత్,సునీల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యపనుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ రామకృష్ణ**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (07) :** పరిశుద్యపనుల పట్ల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో ఎప్పటి కప్పుడు పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజియస్ సిబ్బంది కీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, వనమహోత్సవం, పారిశుద్ధ్య కార్యక్రమం, సీజనల్ వ్యాధులపై పిఆర్ పనులపైన అప్రమత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామకృష్ణారాజు, ఎపియం , పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మడేలేశ్వర స్వామి ఆలయ వార్షిక ఉత్సవాలు

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**-అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన రజక సంఘ సభ్యులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వర స్వామి ఆలయ వార్షిక ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు మంత్రరాజం శ్రీనివాస చార్యులు, మంత్రరాజం జానకి రామ కృష్ణ చార్యులు ల అధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహెూత్సవము ఆలయ వార్షిక పూజలు జరిగాయి. భక్తులు ప్రత్యేక పుజలు నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంట లింబాద్రి, రజక సంఘ పెద్ద మనుషులు మైలరపు నవిన్, మైలరపు రవి, అక్కపెల్లి గంగాధర్, గోల్లపల్లి విక్రమ్, మైలరపు గంగాధర్, అక్కపెల్లి గోపాల్, అక్కపెల్లి అరవింద్ భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితునికి జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 7 :** జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సెప్టెంబర్ 19న నమోదైన వృద్ధురాలిపై అత్యాచారం కేసులో నిందితుడైన పుట్ట గంగారాజంకు 10 ఏళ్ల జైలుశిక్ష, రూ.5500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నారాయణ సోమవారం తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన ఎవరు శిక్ష నుంచి తప్పించుకోలేరని, పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో వ్యాయ విచారణ, నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారన్నారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన సీఐ కృష్ణకుమార్, ఏఎస్ఐ దేవేందర్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేష్, సిఎంఎస్ రాజు, ఏపిపి మల్లేశంలను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## డి.ఆర్.సి.సిని సందర్శించిన విద్యార్థులు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 7 :** ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా సోమవారం కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నలంద స్కూల్ విద్యార్థులు కోరుట్ల మున్సిపల్ పరిధిలోని డి.ఆర్.సి.సి (డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్) ను సోమవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానం, తడి చెత్త నుండి ఎరువు తయారీ, పొడి చెత్తను డి.ఆర్.సి.సి లో వేరు చేసి రీసైక్లింగ్ కు పంపే విధానాలపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ జీ రవీందర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, టీ.ఎం.సి శ్రీరామ్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ అధికారులకు శిక్షణ



**చురకలు విలేకరి, బీర్ పూర్, జులై 7 :** బీర్ పూర్ మండల కేంద్రంలో సోమవారం తహసీల్దార్ సుజాత ఆధ్వర్యంలో మండల పరిధిలోని బిఎల్ఒలకు ఓటర్ జాబితా పై అవగాహనా సదస్సును నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు నమోదు చేయించాలని, మరణించిన వారి పేర్లు తొలగించడం, సవరణలు తొలగింపులపై నమోదు పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ ఎన్నికల మాస్టర్ ట్రేనీస్ రాజశేఖర్, శ్రీనివాస్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, బీర్ పూర్ కార్యాలయ సిబ్బంది, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ రాహుల్, శ్రీనివాస్, సిబ్బంది నరేష్, రఫీ, శేఖర్, రమా, సౌజన్య, బిఎల్వోలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి



**-జిల్లా అదనపు కలెక్టర్ కలెక్టర్ బిఎస్.లత**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 7 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 39 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిషనల్ అధికారి మధుసూదన్, మెట్ప పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 7 :** కోరుట్ల పట్టణంలోని 21వ వార్డుకు చెందిన పలువురు మైనార్టీలు కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బిలాల్ పూరలోని ఏ.ఆర్ గెస్ట్ హౌస్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే డా.సంజయ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై నమ్మకంతో మైనార్టీ సోదరులు బీఆర్ఎస్ లో చేరడం అభినందనీయమని తెలిపారు.

## బియల్ఓలకు అవగాహన



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని రైతు వేదికలో సోమవారం మండల బిఎల్ ఓలకు మాస్టర్ ట్రెనర్స్ శ్రీ పెరంబదురి లింబగిరి స్వామి, అందె శివప్రసాద్, వినోద్ లు ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇటెన్స్ యు రివిజన్ కోరకు ఓటరు శుద్ధీకరణ, ప్రామణికరణ లో బాగంగా, పాం 6,7,8 పైన అవగాహన పైన అవగాహన కల్పించారు. శిక్షణ ఇవ్వడం ఓటర్లతో ఈ విధంగా నడుచుకోవాలని సూచనలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్ బిఎల్ ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నం మండల ప్రత్యేక అధికారిగా బి నారాయణ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ప్రత్యేక అదికారి గా జిల్లా ఇంటర్ మిడియట్ బోర్డు అదికారి బి నారయణ సోమవారం బాధ్యతలు స్వికరించారు. ఈసందర్భంగా ఆయనను మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యలయం లో ఇంచార్జి ఎంపీడీవో రామకృష్ణ ,ఎంపిఓ రామకృష్ణ రాజు లు శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిపీసిసి సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ వెంకటస్వామికి సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ గ్రామం లో సోమవారం టిపీసిసి సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా నియమకం అయిన కోటగిరి వెంకటస్వామి ని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాజీ వనసంరక్షణ సమితి చైర్మన్ సంగిని మారుతి శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కోటగిరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఫండ్స్ ఇప్పించగలరు : మంత్రిని కోరిన మైనార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూలై 07 :** మంత్రివర్యులు వడ్లూరి లక్ష్మణ్ నీ కలిసిన మెట్ పల్లి మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మెట్పల్లి పట్టణానికి చెందిన అన్ని మసీదులు గతంలో మసీదులకు ప్రభుత్వం ద్వారా మెయింటెనెన్స్ కొరకు ఫండ్స్ వచ్చేయి కానీ ఇప్పుడు రావడం లేదు. కావున మీరు మళ్ళీ మసీదులకు ఫండ్స్ ఇప్పించగలరని మా యొక్క మనవి మైనార్టీ నాయకులు, షేక్ మహ్మద్ ముజాహిద్ కోరారు.

# ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-151 దరఖాస్తులు రాక**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూలై 07 :** ప్రజావాణిలో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 151 దరఖాస్తులు కలెక్టర్



స్వీకరించి వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 48, హౌసింగ్ కు 36, డీ ఆర్ డి ఓ కు 23,డీపీఓ కు 10, జిల్లా విద్యాధికారికి 8, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 5, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారికి మూడు చొప్పున, ఎస్ డీ సీ కి 2, ఎస్పీ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, ఈ ఈ ఇరిగేషన్, ఎండి సెస్,ఎల్ డి ఎం,ఈఈపి ఆర్, ఈఓఎస్ ఆర్ఆర్ టెంపుల్ వేములవాడ,జిల్లా పౌరసరఫరాల అధికారి, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా వైద్యాధికారి, ఈ డీ ఎస్సీ కార్పొరేషన్, ఈ డీ ఎం కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అవగాహనపై టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 07 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ ఉప ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాధి అవగాహనపై టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాంను సోమ వారం నిర్వహించారు.ఎల్లారెడ్డిపేట మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా. సారియా అంజుమ్ ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ వెంకటాపూర్ ఉపఆరోగ్య కేంద్రలో నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి.బి సూపర్వైజర్ మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్,బీపీ,దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయని,క్షయ లక్షణాలు ..రెండు వారాలు మించి దగ్గు,జ్వరం,ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం,బరువుతగ్గడం..వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 135 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 25 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 30 మంది సింటమేటిక్ వాళ్ళని X-Ray కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు



ఇస్తామన్నారు అలాగే నిక్షయ్ పోషణ్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో డా. సారియా అంజుమ్ గారు , టి. బి. సూపర్వైజర్, జి మహిపాల్ (ఎస్ టి ఎస్ ), హెచ్ ఎ బాబు, హెచ్ ఎస్ పద్మ , ఎంఎల్ హెచ్ పి ప్రసన్న, చైతన్య, ఏఎన్ఎంలు స్వప్న మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 7 :** సైబర్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని షీ టీం ఇన్చార్జ్ మౌనిక అన్నారు. సోమవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై ఆధ్వర్యంలో పెద్దపెల్లి లోని వ్యవసాయ మార్కెట్ లోని ప్రజలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ మౌనిక మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ



సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, సురేష్, పాల్గొన్నారు.

# షహదత్‌తో ముగిసిన మొహరం వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 7 :** పది రోజులుగా కొనసాగు తున్న మొహరం వేడుకలు సోమవారం తో ముగిసాయి.మొహరం నెల మొదలు కొని పదో రోజు వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో పీరీలను మొదటి రోజు ప్రతిష్ఠింపజేశారు.పది రోజుల పాటు ఆషూర్ ఖానా వద్దా గుండం ఏర్పాటుచేసి రోజు దాని చుట్టూ తిరుగుతూ తెలంగాణ యాసలో పాటలు పాడారు. 8వ రోజు పీరీలను లేపారు.



9వ రోజు మాట్నీలను తీయడం జరిగింది.అలాగే షహదత్ అనగా పదవరోజు పీరీలను లేపి గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు.గ్రామంలో ఆయా మసీదుల వద్ద దుకాణాలను ఏర్పాటు చేయడం జరిగింది.అనం తరం పీరీల వద్ద భక్తులు మొక్కులను చెల్లించుకున్నారు.ఆయా పీరీలకు తట్టెలను మరియు కుడుకలను సమ ర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గత పది రోజులు గా మొహరంనెల పండుగ వాతావరణం నెలకొంది.ఆలూరు వివిధ వేషాధారణ వేసి తమమొక్కులను చెల్లించుకున్నా రు.ఈ వేడుకల్లో పలువురు ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 07 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపురం గ్రామానికి చెందిన మారుపాక చంద్రయ్య కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ నేత ఇమ్రాన్ ఆధ్వర్యంలో వన మహోత్సవం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 7 :** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాత 29 కొత్త 55 వ డివిజన్ లో యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో బొమ్మకల్ టు పాత బజార్ శివాలయం రోడ్డులో పలుచోట్ల మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని వర్షాకాలంలో మొక్కలు నాటడం ద్వారా సకాలానికి వర్షాలు పడి సమస్త జీవజాతికి మేలు జరుగుతుం దని నేతలు పేర్కొన్నారు.ఇమ్రాన్ తో పాటు సిటీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ, వసీం, ఆసీఫ్, రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డే కేర్ సెంటర్‌లో అనాద పిల్లలకు పండ్లు బిస్కెట్లు పంపిణి

**-ఫోటోలు తీసుకోడానికి నిరాకరించిన ఉద్యోగులు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 07 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో డే కేర్ సెంటర్ ను బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అప్పటి మాజీ మంత్రి ప్రస్తుత సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ అట్టహాసంగా ప్రారంభించారు. అప్పటినుండి మొన్నటి వరకు 10,15 మంది వృద్ధులతో ముగ్గురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో డే కేర్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు.సోమవారం డేకేర్ సెంటర్లో మొత్తం నలుగురు అనాధ పిల్లలతో ఇద్దరు ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో నిర్వహిస్తున్నట్టు కనిపించింది.సోమవారం డే కేర్ సెంటర్‌లో వృద్దులు ఉండవచ్చునని కాంగ్రెస్‌పార్టీ నాయకులు పుల్లయ్య గారి తిరుపతి గౌడ్ తన కుటుంబ సభ్యులతో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారిబాల్ రెడ్డి, యమగోండ పద్మారెడ్డి లతో కలిసి వచ్చి అనాదపిల్లలకు పండ్లు బిస్కెట్లు పంపిణి చేశారు, పంపిణి చేసిన పోటోలను తీసుకోంటుండగా తన కొడుకుతో పాటు డ్యూటీలో ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి తీసుకోనివ్వలేదు.డే కేర్ సెంటర్ నిర్వాహకూరాలు మమత జిల్లా అధికారుల అనుమతులుంటేనే డే కేర్ సెంటర్ లోకి గాని పోటోలు తీసుకోడానికి గాని అనుమతిస్తామని ఎక్కడో ఉండి చెరవాణిలో మాట్లాడారు.వచ్చిపోయే వారి పట్ల డే కేర్ సెంటర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు.

# పూచికత్తు లేకుండా 10 కోట్ల వరకు రుణాలు

## -జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 7 :** బడుగు బలహీన వర్గాలకు చెందిన ఒత్సాహికులను పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజ్ పథకం ద్వారా లక్ష రూపాయల నుండి ఐదుకోట్లవరకు ఎటువంటి పూచికత్తు లేకుండా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మీ పథకాన్ని తీసుకువచ్చినట్లు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ తెలిపారు.సోమవారం పెద్దపెల్లి పట్టణంలోని రంగంపల్లిలో గల ఎంకెఆర్ బ్యాంకెట్ హాల్లో నిర్వహించిన సిజిటిఎంఎస్ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకంను సద్వినియోగం చేసుకొని బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. లాభసాటి యూనిట్ ను నెలకొల్పుకొని పదిమందికి ఉపాధి కల్పించేందుకు ఉపయోగపడే ఈ పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఇ నేషనల్ ఎజీఎం మూర్తి,ఎంఎస్ఎం ఈడిప్యూటీ డైరెక్టర్ దశరథ్,ఇండస్ట్రియల్ ఏ డి కీర్తి కాంత్,ఎంఎస్ఎం ఈ ఎన్జీవో మస్తాన్ ఖాన్,ఎల్‌డిఎం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,కెనరా బ్యాంక్, గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్,యాక్సిస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకు, హెచ్డిఎఫ్సి, ఎస్బిఐ ,బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్,పలు బ్యాంకులకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎడ్యుకేషన్ ఫెయిర్ విజయవంతం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 7 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో నిర్వహించిన తెలంగాణ ఎడ్యుకేషన్ ఫెయిర్ సమావేశం విజయవంతమైంది. ఉన్నత విద్య చదువుల కోసం ఏర్పడిన సందేహాలను నివృత్తి చేసుకోవడానికి జగిత్యాల జిల్లాలోని పలువురు విద్యార్థులు భారీగా హాజరయ్యారు. హెల్పింగ్ హాండ్స్ అధినేత ఓయూ ప్రొఫెసర్ డా.రవీందర్ ఆధ్వర్యంలో ఉన్నత విద్య, జాతీయ, రాష్ట్ర స్థాయి అవకాశాలు సదస్సు ఏర్పాటు చేశారు. ఇంటర్, డిగ్రీ, ఐఐటి, నిట్,ట్రిబుల్ ఐటీ,సెంట్రల్ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ, జేఎన్టీయూ ప్రవేశ పరీక్షలు, ఎంసెట్ ఇంజనీరింగ్ ప్రవేశాలు తదితర అంశాల పై ఎడ్యుకేషనల్ అవేర్నెస్ సెమినార్‌కు ముఖ్య అతిధిగా జేఎన్టీయూ కొండగట్టు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.డా.బి . ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మునిసిపల్ చైర్మన్ ఆడవాళ జ్యోతి లక్ష్మణ్ ప్రముఖ సామజికవేత్త గంగ నర్సయ్య, జగిత్యాల జిల్లా ఆర్టీఏ మెంబెర్, వర్తక సంఘ అధ్యక్షులు కంతాల శ్రీనివాస్, కొక్కుల ప్రభాకర్, మామిడాల మునిందర్, విద్యార్థులు, పేరెంట్స్ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. భవిష్యత్ బాటకు మంచి మార్గం ఎంచుకొవాలనుకునే తపన ఉన్న విద్యార్థులకు జాతీయ,రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ పరీక్షలు,ఇంజనీరింగ్ టాప్ కాలేజీ అడ్మిషన్ గురించి,వారి సందేహాలను,సరియైన విధానాన్ని చెప్పి ముందుకు వెళ్ళుటకు సహకరించలనే ఉద్దేశ్యముతో ఉచితంగా ఉస్మానియా యూనివర్సిటి ప్రొపెసర్ ఏ.రవీందర్ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమం విజయవంతం కావడానికి టెక్నికల్ స్పాన్సర్ గా జ్యోతిస్మతి కళాశాలలు, వాగేశ్వరీ, పెద్దపల్లి మదర్ థెరిస్సా కళాశాలలు మానేజ్మెంట్‌గా వ్యవహరించాయి.ఉస్మానియా, జేఎన్టీయూ యూనివర్సిటీ పరిధిలో గల ప్రముఖ ఇంజనీరింగ్,ఫార్మసీ,లా,హెూటల్ మానేజ్మెంట్,ఫాషన్ డిజైన్,డిగ్రీ,పీజీ తదితర కోర్సుల ప్రవేశాల ఉచిత అడ్మిషన్ గైడెన్స్ సహాయం కొరకు 9700344777 మొబైల్‌కు సంప్రదించవచ్చునని తెలిపారు.




# మెప్మా ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జులై 7 :** మెట్‌పల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో 100 రోజుల స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా మెప్మా ఆర్పీలు, మున్సిపల్ మహిళా సిబ్బంది గోరింటాకు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విధులలో ఉన్న గోరింటాకు సేకరించుకుని వచ్చి, సాంప్రదాయబద్ధంగా రోలులో రోకటి సన్నగా నూరి ఒకరి చేతులను ఒకరు అందంగా గోరింటాకుతో అలంకరించుకున్నారు. రిసోర్స్ పర్సన్ల అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ ఆషాఢ మాసంలో ఆడవాళ్లు గోరింటాకు పెట్టుకోవడం ఒక సంప్రదాయంగా వస్తుంది, 100 రోజుల స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా మెహంది వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పట్టణ రిసోర్స్ పర్సన్ శారద మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా జిల్లా అధికారుల సూచనల మేరకు పట్టణంలోని మెప్మా విభాగంలో ఆడపడుచులతో గోరింటాకు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది, ఆషాఢ మాసంలో ఆడవాళ్లు గోరింటాకు పెట్టుకుంటే ఇంట్లో శుభాలు కలుగుతాయని నానుడి ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని ఏటా నిర్వహిస్తూ భవిష్యత్ తరాలకు ఈ వేడుకలను అందించాలన్నారు.

## పలు బాధిత కుటుంబాలకు

# మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 7 :** ధర్మపురి నియోజక వర్గం ధర్మారం మండలం ఖమ్మర్ ఖాన్ పేటలో జవ్వాజి వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, గోపాల్ రావుపేటకు చెందిన చిలువేరి చంద్రయ్య గౌడ్, రేండ్ల చంద్రయ్య ఇటీవలమృతిచెంద గావారికుటుంబాన్ని, నందిమేడా రం, గ్రామానికి చెందిన దేవి సాయి కిరణ్ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని సోమవారం మాజీ మంత్రి కొప్పుల పరామర్శించారు. అనంతరం ఎండపల్లి మండలం ముంజంపల్లి మాజీ సర్పంచ్ చొప్పదండి పద్మ కు శస్త్ర చికిత్స కావడంతో వారిని కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలు సుకొని పరామర్శించారు.పాతగూడూర్ గ్రామానికి చెందిన ముక్తి లస్మవ్వ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఈయనతో పాటు మేడారం పి ఎ సి ఎస్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, మహేందర్ రెడ్డి, దాసరి స్వామి, అంజి,ఆవులశ్రీనివాస్,ఎండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సింహా చలం జగన్,వ్యాల్ల రాంరెడ్డి, రియాజ్, బుచ్చిలింగయ్య, గాదం బాస్కర్, కొమ్ము సంజీవ్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 7 :** కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్టలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాల లోపాలను పరిశీలించి, విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలలో గదుల నిర్మాణాలు, మరమ్మతులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల వంటి సమస్యలపై ఆరా తీసిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# తాళ్లధర్మారంలో చోరీ

**చురకలు విలేకరి,బీర్‌పూర్, జులై 7 :** బీర్ పూర్ మండలంలోని తాళ్లధర్మారం గ్రామంలోని ఒ ఇంట్లో ఆదివారం రాత్రి చోరి జరిగింది. ఇంటి యజమాని బంద్ర జ్యోతి బీర్ పూర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా బీర్ పూర్ ఎస్ఐ సబ్బాని రాజు పరిశీలించి జ్యోతిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన రాజు తన కుమారులు మంచిర్యాల జిల్లాలో ఉండటంతో వారివద్దకు గత నాలుగు రోజుల క్రితం వెళ్లగా ఇంటి వెనుక ఉన్న వారు జ్యోతికి ఫోన్ చేసి మీ ఇంట్లో చోరి జరిగిందని తెలిపారు. జ్యోతి మంచిర్యాల నుండి వచ్చి చూడగా ఇంట్లో ఉన్న కొంత సామగ్రి 52 వేల రూపాయలు పోయినట్లు గుర్తించి బీర్ పూర్ ఎస్ఐ కి పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి క్లూ టీంతో విచారణ చేపట్టినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# హీతిక్ష హత్యకు బాధ్యులను కఠినంగా శిక్షించాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 7 :** కోరుట్ల పట్టణంలోని ఆదర్శ నగర్ కాలనీలో జరిగిన చిన్నారి ఆకుల హీతీక్ష దారుణ హత్యను కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జనీల్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మానవ రూపంలో ఉన్న ఆ రాక్షసులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, ఎవరూ ఇలాంటి క్రూర ఆలోచనలు కూడా చేయకుండా ఉండేందుకు చట్టాలను కఠినంగా అమలు చేసి, బాధ్యులకు కఠిన శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నిరుపేద విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక చేయూత



**చురకలు విలేకరి, మల్లాపూర్, జులై 7 :** మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాయత్రికి ఉన్నత చదువుల్లో భాగంగా హైదరాబాద్ లోని ఉమెన్స్ కళాశాలలో సీటు సాధించగా హస్టల్ ఫీజు రూ.15వేలు ఆర్థిక చేయుతను కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేతుల మీదగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె నివాసంలో కలిసి ఆర్థిక చేయుతనంది, భవిష్యత్తులో ఏ ఇతర అవసరమున్నా తనను సంప్రదించాలని సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు అమినోద్దీన్, బైరి రవి కుమార్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించాలి

### -జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 7 :** ప్రభుత్వ ఆసుపత్రిల్లో ప్రసవాలు సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధ్యక్షతన 50 శాతం కన్నా తక్కువగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు చేయించిన ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, సూపర్ వైజర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గడిచిన ఏప్రిల్, మే, జూన్ మాసాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీల సంఖ్య చాలా తక్కువగా ఉందని పని తీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. వచ్చే మూడు నెలలలో డెలివరీల సంఖ్య 90 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చేయించాలని ఆదేశించారు. ఈ.డి.డి. సమీపంలో ఉన్న గర్భిణులను గుర్తించి టీం సహకారం తో ప్రభుత్వ దవాఖానలో డెలివరీలు అయ్యేటట్లుగా మోటివేషన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్, ఉప వైద్యాధికారి ఎన్ .శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జైపాల్ రెడ్డి , డిపిఓ రవీందర్, ఆరోగ్య విద్య బోధకులు భూమేశ్వర్, తరాల శంకర్, రాజేశం,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో రాజన్న జోన్ స్థాయి
# తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ప్రారంభం

### -పోలీసుల నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభను గుర్తించడానికే ఈ పోటీలు పోలీస్ కమీషనర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 7 :**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంగా రాజన్న జోన్ III స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ఘనంగా ప్రారంభమ య్యాయి. పోలీసు వృత్తిలో మరింత నైపుణ్యం,సామర్థ్యం,ప్రతిభ పెంపొందిం చుకునేందుకు ఈ 'పోలీసు డ్యూటీ మీట్'ను నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ఆలం పేర్కొన్నారు.నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత మరియు నైపుణ్యం కనబరిచే విధంగా ఈ పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ జూలై నెలలో వరంగల్‌లో నిర్వహించను న్నారు.దానిలో భాగంగా డీజీపీ ఆదే శాల మేరకు రాజన్న జోన్ పరిధిలోని కరీంనగర్, సిద్దిపేట పోలీస్ కమీషన రేట్లు,మెదక్, కామారెడ్డి మరియు సిరిసిల్ల జిల్లాల పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో రాజన్న జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ఆలం ముఖ్య అతిథిగా హాజరై డ్యూటీ మీట్ పోటీలను ప్రారం భించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ,విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నేర దర్యాప్తు లో మరింత శాస్త్రీయత సాధించే దిశగా ఈ డ్యూటీ మీట్ ఉపయోగపడుతుం దన్నారు. క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందని వివరించారు.ఈరోజు రాజన్న జోన్ పరిధిలోని అధికారులు మరియు సిబ్బందికి పలు విభాగాల్లో పోటీలు నిర్వహించబడుతున్నాయి. వాటిలో : సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్: ఫోరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్, ఓరల్ టెస్ట్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్, ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ (ప్రాక్టికల్ మరియు ఓరల్ టెస్ట్), క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ (ప్రాక్టికల్),పోలీస్ పోర్ట్రైట్ (ప్రాక్టికల్ మరియు రాత పరీక్ష), అబ్జర్వేషన్ టెస్ట్ (ప్రాక్టికల్ మరియు రాత పరీక్ష).యాంటీ సబాటేజ్ చెక్: వెహికల్ సెర్చ్,గ్రౌండ్‌సర్చ్, రూమ్ సెర్చ్,యాక్సిస్ కంట్రోల్.కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్: కంప్యూటర్ అవేర్నెస్,ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రా మింగ్ ఎబిలిటీ.డాగ్ స్క్వాడ్ కాంపి టీషన్: ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్, నార్కోటిక్స్, సెర్చ్.పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్.పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెలలో వరంగల్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీమీట్‌కి ఎంపిక చేయబడ తారని కమీషనర్ తెలిపారు.సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్,ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం,కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందు కు, అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, సంక్లిష్టమైన కేసులను పరిష్కరించడానికి,ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగు దలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహద పడుతుందన్నారు.ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ లలో వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని, ఇక్కడ ఎంపికై రాజన్న జోన్ తరపున మరియు జాతీయ పోలీస్ డ్యూటీ మీట్ లలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి కరీంనగర్ కమిషనరేట్‌కు, రాజన్నజోన్‌కు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీ లు శ్రీనివాస్ జి, విజయ్ కుమార్, వాసాల సతీష్, వేణుగోపాల్, యాదగిరి స్వామి, రంగ నాయక్, పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సునీల్ రావు ఆస్తులపై ఏసీబీ విచారణ జరిపించాలి

### -సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 7 :** కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు అక్రమ ఆస్తులపై ఏసీబీ అధికారులతో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కసిరెడ్డి సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.సిపిఐ కరీంనగర్ నగర కార్యవర్గ సమావేశం సోమవారం న్యాలపట్ల రాజుఅధ్యక్షతన బద్దంఎల్లారెడ్డి భవన్ లొ జరిగింది.ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగర మాజీ మేయర్ సునీల్ రావు పదవీకాలంలో స్మార్ట్ సిటీ పనుల్లో పూర్తిగా అవినీతి రాజ్యమేలిందని కోట్ల రూపాయలు నీటిపాలు అయ్యాయని సునీల్‌రావు టిఆర్ఎస్ పార్టీలో ఉన్నంత కాలం అవినీతి నోరు మెదపలేదని బిజెపిలో చేరి అవినీతి జరిగిందని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. సునీల్ రావు హాయంలో జరిగిన ప్రతి పనిలో పర్సెంటేజీల రాజ్యం నడిచిందని చిన్న చిన్న పనులకు కోట్ల రూపాయల బిల్లులు దొబ్బారని జంక్షన్లలో రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, టాయిలెట్ల నిర్మాణం, పార్కుల సుందరీకరణ, ఫుట్ పాతుల, సైడ్ ట్రాక్స్, మానేరు రివర్ ఫ్రంట్,తీగల వంతెన నిర్మాణం తదితర పనుల్లో నాణ్యత కొరవడి పూర్తిగా అవినీతి జరిగిందని తెలిపారు. సునీల్ రావు నువ్వు ఏం పని చేస్తున్నావని నీకు కోట్ల రూపాలు ఆస్తులు వచ్చాయో ప్రజలకు వివరించాలని ఏమి పని చేయని నువ్వు కోట్ల రూపాయల బహు ళ అంతస్తుల భవంతులు ఎలా నిర్మిం చావో ప్రజలకు వివరించాలన్నారు . కరీంనగర్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు ఇవ్వక పోవడం ఇందిరమ్మ కమిటీలు వెయ్యక పోవడం వారి ప్రభుత్వ అసమర్ధ తకు నిదర్శనం అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బీర్ల పద్మ,కొట్టి అంజలి నగర కార్యవర్గ సభ్యులు గామినేని సత్తయ్య, కసి బోసుల సంతోష్ చారి, నునావతు శ్రీనివాస్, నగు నూరి రమేష్, ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాలబైరవ ఆలయంలో మంత్రి అడ్లూరి ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 7 :** గొల్లపల్లి మండలం రంగధాముని పల్లె శ్రీ కాలభైరవ దేవాలయంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలోని రంగదేవుని పల్లె గ్రామాన్ని సందర్శించిన మంత్రి భక్తిశ్రద్ధలతో ఆలయంలో దర్శనం చేసుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలుపుకున్న మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 7 :** గతంలో బుగ్గారం పర్యటనకు వచ్చిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండల కేంద్రానికి చెందిన వికలాంగుడు దూడ జాన్ కలిసి బ్యాటరీ సైకిల్ లేక ఇబ్బంది పడుతున్నానని తనకు ఏదైనా బ్యాటరీ వాహనం ఇప్పించాలని కోరగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి బ్యాటరీ సైకిల్ ను మంజూరు చేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట నిలుపుకున్నారు. సోమవారం బ్యాటరీ సైకిల్ ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు, మండల నాయకులతో కలిసి జాన్‌కు అందజేసారు. తాను కోరిన వెంటనే చొరవ చుపి స్కూటిని అందజేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దివ్యంగుడు జాన్ ధన్యవాదాలు తెలియజేశారు.

## దండోరా దళపతి... మందకృష్ణ మాదిగ



**చురకలు విలేకరి,రాయికల్, జులై 7 :** ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేసి వర్గీకరణ సాధించిన దండోరా దళపతి మందకృష్ణ మాదిగ అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ అన్నారు.సోమవారం రాయికల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆత్మగౌరవం మాదిగ, మాదిగ ఉపకులాలకు తరతరాలుగా అన్యాయం జరుగుతుందనే నేపథ్యంలో రాజ్యాంగం ప్రకారం.. జనాభా ధమాషా ప్రతిపాదిక రాజ్యాంగ బద్ధంగా ఎవరి వాట వారికే దక్కే విధంగా రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో 1994 జులై 7న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్‌లో వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో స్థాపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో బాపురపు నరసయ్య, తలారి రాజేష్, బాలరాజు, ప్రకాష్, రాజేష్, సాయిలు, దిల్ రాజు, నిగ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి బీజేపీ సై

**-కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ మండలాధ్యక్షులతో బండి సంజయ్ భేటీ**
**-ఎన్నికల్లో గెలుపు బాధ్యతను భుజాన వేసుకోవాలని సూచన**
**స్థానిక సంస్థల అభివృద్ధిలో కేంద్ర పాత్రను ఇంటింటా ప్రచారం చేయాలన్న సంజయ్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 7 :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు కమల దళం సై అంటోంది.రాబోయే పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనుసరించాల్సని వ్యూహం,చేపట్టాల్సిన కార్యక్రమాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్ లోని రేకుర్తి రాజశ్రీ గార్డెన్‌లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ మండలాధ్యక్షులతో అంతర్గత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపే వాళ్లెందరున్నారు? అని అడిగిన ప్రశ్నకు దాదాపు అందరూ ఎన్నికల్లో పోటీకి సిద్ధమని చేతులెత్తారు.ఈ నేపథ్యంలో వాళ్లను ఉద్దేశించి సంజయ్ ప్రసంగిస్తూ ఏమన్నారంటే... స్థానిక సంస్థల్లో వాతావారణం బీజేపీకి అనుకూలంగా ఉంది.స్థానిక ఎన్నికల్లో పార్టీ హవా ఎంత ముఖ్యమో, ఆ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థికి ఉన్న ఇమేజ్ కూడా అంతే ముఖ్యం.దీనిని దృష్టిలో ఉంచుకని మీ పంచాయతీ,మండల, మున్సిపాలిటీల పరిధిలో వ్యక్తిగత ఓటు బ్యాంకు ఉన్న నాయకులంతా పోటీలో ఉండాలి. మిగిలిన వారంతా ఎన్నికల్లో పార్టీని గెలిపించే బాధ్యతను భుజాన వేసుకోవాలి.ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుందాం.ఆ కసితో నేను పనిచేస్తున్నా.మండలాధ్యక్షులు సైతం తమ తమ మండలాల పరిధిలో అత్యధిక సర్పంచ్, వార్డు కౌన్సిలర్ స్థానాలను గెలిపించే బాధ్యతను తీసుకోవాలి.అందుకు తగిన ప్రణాళికను రూపొందించుకుని ఎన్నికల రంగంలోకి దిగాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధానంగా రెండు అంశాలను ప్రచారం చేయాలి. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిధులివ్వకుండా స్థానిక సంస్థలను ఏ విధంగా నీరుగార్చింది? అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు బిల్లులివ్వకుండా ద్రోహం చేసిందనే విషయంతోపాటు 19 నెలల కాంగ్రెస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకుండా, కనీస అభివృద్ధి పనులు చేయకుండా ఏ విధంగా నష్టం చేకూరుస్తుందనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దీంతోపాటు గత 11 ఏళ్లలో పంచాయతీలు అభివృద్ధి చెందాయంలే నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సాధ్యమైందనే అంశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి.రైతు వేదికలు,పల్లె ప్రక్రుతి వనాలు , సీసీ రోడ్లుసహా స్మశాన వాటికల నిర్మాణం దాకా కేంద్రం ఇచ్చిన నిధులతోనే నిర్మించారనే విషయాన్ని ఇంటింటికీ, గల్లీగల్లీకి తీసుకెళ్లాలి.

# ఆటో ఎక్కిన పీరీలు



గ్రామం సమీపంలోని గునుకుల పల్లె కు షహదత్ సందర్భంగా ఊరేగించేందుకు ముజావర్లు ఆటోలో తీసుకెళ్తుండగా "చురకలు" కెమెరా క్లిక్ మనిపించింది.

**చురకలు విలేఖరి చిగురు మామిడి జూలై 7 :** ఎనుకటి కాలంలో మొహర్రం మాసం వచ్చిందంటే చాలు, పీరిల కొట్టం కాడ గ్రామ చిన్న, పెద్దలతో సందడిగా ఉండేది. ఎత్తుకుంటే పుణ్యం లభిస్తుందని బరకతిగా ఉంటుందని భావించి పీరిలను ఎత్తుకునేందుకు పోటీ ఉండేది. అలావాకాడ ఆటలాడేందుకు వివిధ యూత్ గ్రూపులు నేనంటే నేనని వాదులాడుకునే వారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగై పోతుండటం, రానురాను పండుగలకు ఆదరణ తగ్గుతుండడంతో గ్రామాల్లో పిరీలు ఎత్తుకునే వారు కరువైన పరిస్థితి నెలకొందనేదానికి ఆటోలో ఎక్కిన ఈపీరిలా పరిస్థితి చూస్తే అద్దం పడుతోంది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి

# సెక్సువల్ మసాజ్ పేరుతో మోసం

**-దోపిడీకి పాల్పడిన ముగ్గురు అరెస్ట్ - మరొకరి కోసం గాలింపు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 7 :** కరీంనగర్‌లో సెక్సువల్ మసాజ్ యాప్ ద్వారా యువకులను ట్రాప్ చేసి,బెదిరించి డబ్బులు దోచుకుంటున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ ఘటనకు సంబంధించి రూరల్ పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేశారు.వివరాల్లోకి వెళ్తే, నిజామాబాద్ జిల్లా తాళ్ళపల్లి గ్రామానికి చెందిన పిపావత్ నగేశ్ (21) కరీంనగర్‌లో డిగ్రీ చదువుతూ, రాంనగర్ లోని SC హాస్టల్‌లో ఉంటున్నాడు. ఇటీవలే హైదరాబాద్‌లో స్పా మసాజ్ నేర్చుకున్న నగేశ్, కరీంనగర్ వచ్చి 'గ్రైండర్' అనే డేటింగ్ యాప్‌ను ఉపయోగించి హోమోసెక్సువల్ మసాజ్‌లు చేయడం మొదలుపెట్టాడు. ఎవరైనా ఫోన్ చేసి కోరితే, వారి వద్దకు వెళ్లి మసాజ్ చేసి డబ్బులు తీసుకునేవాడు.ఈ నెల 4న, గ్రైండర్ యాప్ ద్వారా ఒక వ్యక్తి నగేశ్‌ను సెక్సువల్ మసాజ్ కోసం పిలిచాడు. కరీంనగర్ నుండి పెద్దపల్లి వెళ్లే దారిలో ఉన్న ఎఫ్.ఎం. రేడియో స్టేషన్ వద్దకు రమ్మని చెప్పడంతో, నగేశ్ రాపిడోలో బైక్ బుక్ చేసుకొని అక్కడికి వెళ్ళాడు.అక్కడ ఒక వ్యక్తి పరిచయం చేసుకొని,ఇద్దరూ కలిసి రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్ళారు.మసాజ్‌ల గురించి మాట్లాడుతుండగా,అప్పటికే రెండు వైపుల నుండి వచ్చిన మరో ఇద్దరు వ్యక్తులు నగేశ్‌ను దూషిస్తూ, చేతులతో కొట్టారు. అతని వద్ద ఉన్న డబ్బులు ఇవ్వాలని, లేదంటే చంపేస్తామని బెదిరించారు.భయపడిన నగేశ్ తన ఫోన్‌పే ద్వారా వారి నంబర్‌కు15,000 పంపించాడు.అలాగే, జేబులో ఉన్న 2,000 మరియు చేతికి ఉన్న వాచ్‌ను కూడా ఇచ్చేశాడు. డబ్బులు తీసుకున్న అనంతరం నిందితులు అక్కడి నుండి పారిపోయారు.భయంతో రెండు రోజులు హాస్టల్‌లోనే ఉన్న నగేశ్, శనివారం (జులై 6) పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి, నగేశ్ పంపించిన ఫోన్‌పే నంబర్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. రూరల్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పడి నిందితుల కోసం గాలించాయి.జులై 7 మధ్యాహ్నం,సాంకేతికతను ఉపయోగించి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగర్ కు చెందిన ఎస్.కె. షాబుద్దీన్ ఏ సాదాబ్ ఇంటి వద్దకు వెళ్ళిన పోలీసులు,ఈ నేరంలో పాల్గొన్న ముగ్గురు నిందితులు ముస్తాఫా ఏ ఇమ్రాన్, మహ్మద్ అమీర్, మరియు సాదాబ్‌లను పట్టుకున్నారు.పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 14,000 నగదు మరియు 3 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో రిమాండ్‌కు తరలించారు.ఈ సమావేశంలో సి.ఐ. నిరంజన్ రెడ్డి తో పాటు ఎస్సై లక్ష్మా రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# పిన్ని లీలలు ఎన్నో.....!

**-పిచ్చెక్కించిన ఆశనా**
**-వెర్రెక్కించిన బిట్ కాయినా**
**-చాటుమాటు సంబంధమా**
**-తోడికోడలిపై అక్కసు చిన్నారి హత్యకు దారి**
**-యూట్యూబ్ చూసి ఘాతుకం**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జులై 7 :** పిన్ని పరాయిదైపోయింది. అమ్మ తర్వాత అమ్మలా ఉండాల్సిన పిన్ని తోడేలయింది. అభం శుభం తెలియని చిన్నారి ప్రాణాలు బలిగొంది. ఉమ్మడి కుటుంబాల్లో తల్లి తర్వాత ఎక్కువగా చనువుతో ఉండేది పిన్ని, పెద్దమ్మలతోనే. అమ్మతో చెప్పుకోని విషయాలు కూడా పిన్ని, పెద్దమ్మలతో షేర్ చేసుకునేంతలా క్లోజ్‌గా ఉంటారు పిల్లలు. అలాంటిది కూతురు లాంటి చిన్నారిని ఓ పిన్ని అతి కిరాతకంగా చంపడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది.ఆకుల మమత అలియాస్ మౌనిక క్రూరత్వంవెలుగులోకి వచ్చింది.

**పగబట్టిన పిన్ని...**

ఆదర్శనగర్‌లో జరిగిన చిన్నారి హత్యకేసు పోలీసులకు సవాల్‌గా మారింది.జిల్లాఎస్పీ అశోక్ కుమార్ దగ్గరుండి దర్యాప్తు పర్యవేక్షించారు. దాదాపు యాభై మందిని పోలీసులు ఎంక్వైరీ చేయడం హాట్ టాపికైంది. తొలుత పలు రకాల అనుమానాలు వ్యక్తమైనా... చివరకు చిన్నమ్మే హత్యకు ఒడిగట్టిందనే విషయం దుమారం రేపింది. అదలావుంటే దర్యాప్తు నిష్పక్షపాతంగా జరిపితే మరిన్ని నిజాలు వెలుగుచూసే అవకాశం ఉందంటున్నారు స్థానికులు.

**బిట్ కాయిన్ ఉచ్చు...**

భర్త విదేశాలకు వెళ్లి కష్టపడి సంపాదిస్తుంటే... ఇక్కడ భార్యేమో డబ్బు మోజులో పడింది. బిట్ కాయిన్ ఉచ్చులో చిక్కుకుని పచ్చని సంసారం నాశనం చేసుకుంది మమత అలియాస్ మౌనిక. 25 లక్షలకు పైగా బిట్ కాయిన్ వ్యాపారంలో పెట్టిందనే విషయం పోలీసుల దర్యాప్తులో తేలినట్లు సమాచారం.బంధువుల నుంచి కూడా డబ్బులు పెట్టించేదేమోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆ క్రమంలో బంధువులు తనతో సరిగా మాట్లాడకుండా... తోడికోడలితో మంచిగా మాట్లాడేసరికి ఆమెపై పగ పెంచుకుందో ఏమో గానీ... చివరకు చిన్నారి బలిపశువైంది. అసలు మమతను బిట్ కాయిన్ ముగ్గులోకి ఎవరు దించారనే దిశగా దర్యాప్తు చేస్తే మరిన్ని నిజాలు బయటపడే అవకాశం లేకపోలేదనే టాక్ నడుస్తోంది.ఏ లోటులేని కుటుంబంలో... బిట్ కాయిన్ ఉచ్చు పెద్ద దుమారమే రేపిందనేది చర్చానీయాంశంగా మారింది.

**చేసిన తప్పు బయటపడొద్దని....**

అదలావుంటే... విదేశాల్లో ఉన్న భర్త దగ్గరకు వెళ్లేందుకు తోడికోడలు రెడీ అవుతున్న తరుణంలో మమత ఈ దారుణానికి ఒడిగట్టింది.మమత భర్త కూడా విదేశాల్లో ఉండటం... తోడికోడలు అక్కడికి వెళుతుండటం జీర్ణించుకోలేకపోయిందనే విషయం బయటపడింది.బిట్ కాయిన్ వ్యాపారంలో తాను పెట్టిన డబ్బుల గురించి తోడికోడలు తన భర్తకు ఎక్కడ చెబుతుందోననే భయం మమతను వెంటాడిందేమోననే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అంతేకాదు చాటుమాటు సంబంధాలు ఏమైనా ఉంటే... ఆ విషయం కూడా తోడికోడలుకు తెలుసేమో అనేది మరో కోణంగా కనిపిస్తోంది.ఆ క్రమంలో చిన్నారిని చంపేస్తే...తోడికోడలు విదేశాలకు వెళ్లకుండా ఆగిపోతుందనే కోణంలో హత్య చేసినట్లుగా భావిస్తున్నారు కొందరు.

**యూట్యూబ్ ప్రేరణ....**

ఐదేళ్ల చిన్నారిని అతి కిరాతకంగా చంపడం మామూలు విషయం కాదు. మామూలు గృహిణి మమతకు అంత ధైర్యం ఎలా వచ్చిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తే విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయని సమాచారం.యూట్యూబ్ వేదికగా పలు వీడియోలు చూసి హత్యకు ప్లాన్ చేసిందనే క్లూ దొరికినట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా ఆమె ఫోన్ తనిఖీ చేస్తే ఈ విషయం బయటపడినట్లుగా అర్థమవుతోంది.

**పక్కోడి ఖాతాలో వేసేస్తే పోలా...**

అదంతా ఒక ఎత్తైతే... చిన్నారిని చంపేసి పక్కింటోడి ఖాతాలో వేద్దామనుకున్న ఐడియా... మమత మానసిక స్థితికి అద్దం పడుతోంది. పక్కింట్లో నివాసముండే ఒక వ్యక్తి సైకోగా వ్యవహరిస్తాడనే ప్రచారముంది. అదే అదనుగా తీసుకుని ఈ చిన్నారి హత్యను అతడి ఖాతాలో వేసేందుకు సిద్ధమైంది. అలాగే అందర్నీ నమ్మించే ప్రయత్నం కూడా చేసింది. అయితే అతడు ఊర్లో లేకపోవడం... ఆ ఇంటికి తాళం ఉండటం... వెరసి పోలీసుల దృష్టి ఇతరుల మీదకు మళ్లింది. ఆ క్రమంలో మమతను ఇంటరాగేషన్ చేయడంతో అసలు విషయం వెలుగుచూసింది.

**ఎవరైనా సహకరించారా...?**

చిన్నారిని హత్య చేయడంలో మమతకు ఎవరైనా సహకరించారా? అనే కోణంలో కూడా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆమె ఫోన్ కాంటాక్ట్ లిస్ట్ క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు... ఎవరితో ఎప్పుడెప్పుడు మాట్లాడిందో ఆరా తీస్తే మరిన్ని నిజాలు బయటపడే అవకాశముందనే చర్చ జరుగుతోంది. మమతకు బిట్ కాయిన్ పరిచయం చేసిన వ్యక్తులు ఎవరైనా ఈ మర్డర్ కేసులో పాలుపంచుకున్నారా అనేది కూడా హాట్ టాపికైంది.